

మణుగూరు టౌన్: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో రేగా కాంతారావు



సారపాక: వేమూరితో రేగా కాంతారావు



మణుగూరు టౌన్: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో రేగా కాంతారావు

# 'కారు' హుషారు..!

మణుగూరు టౌన్, నవంబర్ 27: 'కారు'– జోరుగా, హుషారుగా యమ స్పీడ్‌తో దూసుకెళ్తున్నది. బీఆర్‌ఎస్ శ్రేణులు జోరు మీదున్నారు. ఈ జోరును, హుషారును చూస్తున్న మిగతా పార్టీల్లోని నాయకులు, కార్యకర్తలు.. 'మేం కూడా మీతోపాటే' అంటూ 'కారు' ఎక్కుతున్నారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని భగత్‌సింగ్ నగర్, చేపల మార్కెట్ ఏరియాల నుంచి కాంగ్రెస్‌కు చెందిన 400 కుటుంబాల వారు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వారందరికీ రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రజలందరికీ గులాబీ జెండా కొండత అండగా ఉంటుందని అన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని, బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని, ఓట్లు అభ్యర్థించాలని కోరారు.

సారపాక, నవంబర్ 27: సారపాకకు చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు, టీఎన్‌టీయూసీ మాజీ నాయకుడు వేమూరి గంగాప్రసాద్ సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయనకు రేగా కాంతారావు గులాబీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ యువజన నాయకులు కోమటిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మణికంఠ ఆధ్వర్యంలో సారపాకకు చెందిన కొందరు సోమవారం పార్టీలో చేరారు. వారికి రేగా కాంతారావు గులాబీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

### ఇంటింటి ప్రచారం

ఆళ్లపల్లి, నవంబర్ 27: మండలవ్యాప్తంగా బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఇం టింటి ప్రచారం నిర్వహించారు. కొండ్రు మంజుభార్గవి, రామయ్య, వెంకటేశ్వర్లు, శంకర్‌బాబు, నరసింహారావు, వెంకటనారాయణ, ప్రేమకళ, నిర్మల, నర్సింహారావు, నరసింహారావు, బాబా, రాంబాబు, హఫీజ్, వెంకటేష్, సతీష్, ఆరిఫ్, కిషోర్‌బాబు, భద్రం, ప్రసాద్, రవికుమా ర్, ఖయ్యూం, ప్రవీణ్, నరేష్, సమ్మయ్య, కృష్ణ, లక్ష్మయ్య, సాంబయ్య, సుధాకర్, బాబు, సాయన్న, రవి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

కరకగూడెం, నవంబర్ 27: మండలంలోని రఘునాథపాలెంలో బీఆర్‌ఎస్ నాయకులు–ప్రజాప్రతినిధులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వ అభివృద్ధి–సంక్షేమ పథకాలను వివరించారు. వెంకటేశ్వర్లు, రంజిత్, పాపారావు, నిరంజన్, సత్యనారాయణ, రాంమూర్తి, సమ్మయ్య, రవి, శ్రీను, నీలేష్, ప్రేమ్, లక్ష్మి, కరుణ, ముకుంద, సీతయ్య, అంజయ్య పాల్గొన్నారు.

పినపాక, నవంబర్ 27: రేగా కాంతారావు గెలిపించాలని కోరుతూ మండలంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పగడాల సతీష్‌రెడ్డి, బూర రమేష్, వెంకటేశ్వరరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కే జహంగీర్, కాశిరెడ్డి, నాసర్‌రెడ్డి, శేఖర్, నర్సింహారావు పాల్గొన్నారు.

### ఐటీసీ పీఎస్‌పీడీలో విస్తృత ప్రచారం

సారపాక, నవంబర్ 27: సారపాకలోని ఐటీసీ పీఎస్‌పీడీలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు–నాయకులు సోమవారం విస్తృత ప్రచారం చేశారు. నర్సరీ గేట్ వద్ద అక్కడి కార్మికులతో జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత మాట్లాడారు. కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లు, రైతు బీమా, రైతు బంధు తదితర పథకాలను ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. బీఆర్‌ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు. ఐటీసీ యూనిట్ హెడ్ సిద్ధార్థ మహంతిని కలిసి బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలు అందించి మద్దతివ్వాలని కోరారు. బిక్కసాని శ్రీనివాసరావు, గోపిరెడ్డి రమణారెడ్డి, జలగం జగదీష్, గోనె దారుగా, రాయల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### రేగా కాంతారావుకు మద్దతు

మణుగూరు టౌన్, నవంబర్ 27: రేగా కాంతారావుకు తెలంగాణ దళిత సమితి రాష్ట్ర అధ్యక్షుడు పప్పుల సుధాకర్ మద్దతు ప్రకటించారు. మండలంలోని కొత్తకొండాపురం గ్రామంలో ప్రచారం చేస్తున్న రేగా కాంతారావును కలుసుకుని సంపూర్ణ మద్దతు తెలిపారు. రేగా కాంతారావుకు ప్రజలంతా అండగా నిలవాలని కోరారు. ఉద్యమ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నల్లా రాధాకృష్ణ, దళిత సమితి నాయకులు బాబూరావు, కుమార్ పాల్గొన్నారు.

మణుగూరు టౌన్, నవంబర్ 27: రేగా కాంతారావుకు తెలంగాణ రాష్ట్ర అప్తాల్మిక్ అసిస్టెంట్ల్స్, అప్టోమెట్రిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు బాసిపాక రాజేష్, ఉపాధ్యక్షులు కండె రవీందర్ సంపూర్ణ మద్దతు తెలిపారు. వారు సోమవారం మణుగూరులో రేగా కాంతారావును కలిశారు. రేగా కాంతారావుకు మద్దతునిస్తూ తమ అసోసియేషన్ ఏకగ్రీవంగా తీర్మానించినట్లు చెప్పారు. రేగా గెలుపునకు కృషి చేస్తామన్నారు.



ఆళ్లపల్లి: మర్కోడులో ప్రచారం



సారపాక: బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో రేగా కాంతారావు



పినపాక: అమరవరంలో ఇంటింటి ప్రచారం





మణుగూరు టౌన్: రేగా కాంతారావుకు మద్దతు ప్రకటిస్తున్న దళిత సమితి నాయకులు, అప్తాల్మిక్ అసిస్టెంట్, అప్తోమెట్రిస్ట్ అసోసియేషన్ సభ్యులు



కరకగూడెం: రఘునాథపాలెంలో డమ్మీ ఈవీఎంతో ప్రచారం



పినపాక: ఈబయ్యారంలో ప్రచార ర్యాలీ



సారపాక: ఐటీసీ నర్సరీ గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న నాయకులు

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు

మణుగూరు టౌన్, నవంబర్ 27: అసెంబ్లీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు ఒక ప్రకటనలో హెచ్చరించారు. ఓటింగ్‌కు 48 గంటల ముందు (28వ తేదీ సాయంత్రం 4.00 గంటల నుంచి) ఎన్నికల ప్రచారం నిలిపివేయాలని పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందని, ఓటర్లను ప్రభావితం చేసే ఇతర ప్రాంతాలకు చెందిన వారు ఉండకూడదని తెలిపారు.

## అయ్యప్ప స్వాముల పడిపూజ

మణుగూరు టౌన్, నవంబర్ 27: స్థానిక కాళీమాత ఏరియాలో అయ్యప్ప స్వాములు సోమవారం పడిపూజ మహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా రేగా కాంతారావు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. పడి పూజలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రజలపై అయ్యప్ప స్వామి కృప తప్పక ఉంటుందన్నారు. పినపాక నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామి వారిని కోరుకున్నట్లు తెలిపారు.

